**రామారావు ఆఫీసు వొదిలి ఇంటికి వెళ్దామని అనుకుని ఆ ప్రయత్నం మొదలుపెట్టేసరికి ఫోన్‌లో అతన్ని పిలుస్తున్నా రెవరోనని కబురు వొచ్చింది.**

**అస్తవ్యస్తంగావున్న టేబిల్‌మీది కాగితాలనీ, ఫైళ్ళనీ అలాగే వొదిలేసి, అటువేపు గదిలో వున్న టెలిఫోన్ దగ్గరకి నడిచాడు.**

ఆలిస్ అతన్నిచూసి, చిన్న చిరునవ్వు ఒకటి విసిరి, "మీ ఫ్రెండ్...." అంది.

రిసీవరు అందుకుంటూ, "ఏ ఫ్రెండు?" అన్నాడు రామారావు. కుతూహలంతో కాదు; ఆమె చిరునవ్వుకి మరేం సమాధానం చెప్పాలో తెలీక.

ఆలిస్ మరో చిరునవ్వు విసిరి, టేబిల్ సర్దుకోవడంలో నిమగ్నమై పోయింది.

"రామారావు" అన్నాడు రామారావు ఫోన్ ముఖద్వారంలోకి. ఈ అచేతనమైన పరికరంలోకి తన పేరు చెప్పుకోవాలంటే అతనికి అదోలా ఉంటుంది. కాని, టెలిఫోన్ కంపెనీవాళ్ళు "హల్లో" అనమంటే అదీ కాదు. అతనికి ఇద్దరు అక్కలు ఉన్నారు.

"ఏమిటి సంగతి?" అన్నాడు రాధ- అదే, మూర్తి.

"ఆఫీసులో ఇంకా ఎంత సేపు వుంటావు?"

"బయల్దేరే ప్రయత్నంలో వున్నాను- నీ ఫోను...."

"అయితే అక్కడే ఉండు" అన్నాడు మూర్తి, ఆజ్ఞాపిస్తోన్నట్టు. రామారావుకి కోపం రాలేదు.

"ఏం?" అన్నాడు.

లాగ అయిపోయావు!" అన్నాడు మూర్తి నవ్వుతూ.

"షటప్! ఆమె చాలా మంచిపిల్ల!" అన్నాడు కొంచెమే అయినా నిజమైన కోపంతో రామారావు.

"అమ్మాయిల్లో మంచివాళ్ళు అనేక రకాలు" అన్నాడు నవ్వుతోనే మూర్తి. రామారావు ఏమీ అనకపోతే, "కొంచెం ప్రయత్నించు-నీకే తెలుస్తుంది....ఆలిస్‌కి నీ మీద ఎంతో ఆశ" అన్నాడు.

"షటప్" అని మళ్ళీ అని రిసీవర్ బలంగా క్రేడిల్‌లో పెట్టేడు రామారావు.

# గుడ్ బాయ్

## ఇచ్ఛాపురపు జగన్నాథరావు

వద్దని పదే పదే ఆశ్వాసిస్తూ ఉంటారు. ఎక్కడా నియమాలు దాటి ప్రవర్తించడం రామారావు పద్ధతి కాదు. అందుకని తనపేరు చెప్పక తప్పదు. పెళ్ళిళ్ళలో పేర్లు చెప్పడం ఫోనెత్తినప్పుడల్లా అతనికి జ్ఞాపకం వొస్తుంది. అతనెన్నో పెళ్ళిళ్ళు చూశాడని కాదు. కాని చూసిన ఒకటి, రెండు అతనికి మరుపురానివి.

"నేనోయ్! హల్లో! రాధని" అంది అవతలి గొంతు.

ముఖం చిట్లించాడు రామారావు. ఈ 'రాధ' గొడవ అతని కెప్పుడూ సరిపడదు. లక్షణంగా అయిదడుగుల ఎనిమిదంగుళాల ఎత్తూ, మూడేసి అంగుళాల నల్లటి మీసాలూ పెట్టుకున్న రాధాకృష్ణమూర్తి తనని తాను రాధగా ఎందుకు పిలుచుకుంటాడో తెలీదు. పోనీ అతనికి చెల్లాయిల్లేక వాళ్ళ వాళ్ళు చిన్నప్పట్నించీ అలాగ పిలిచి పిలిచి అతని కలవడిందేమో

ఏ పనైనా అలవాటు లేనిది చెయ్యాలంటే దాని క్కారణం తెలుసుకోవాలని రామారావు అభిప్రాయం.

"స్వయంగా చెప్తాను."

"రేపు కలియకూడదూ?"

"ఏం? ఇవేళ ఏదైనా అందమైన ఎంగేజ్‌మెంట్ వుందా?"

"నీకు తెలీని ఎంగేజిమెంట్ నాకెక్కడ మూర్తీ?"

"అవున్లే! బుద్ధిమంతుడివి!....నీ గర్ల్ ఫ్రెండ్స్...."

"నాకు గర్ల్ ఫ్రెండ్సెమిట్లే!...."

"ఆలిస్...." అన్నాడు మూర్తి.

రామారావు తడబడ్డాడు. ఆలిస్ ఎదురుగా కూర్చుని తనవంకే చూస్తోంది.

"ఆమె.... ఆమె....' అన్నాడు రామారావు.


"అదే. చూశావా! పేరు వినగానే మేక

పెళ్ళి కాని అమ్మాయి ఆలిస్‌మీద అతనికి చాలా గౌరవం. ఆలిస్ కూడా అతన్ని చాలా గౌరవిస్తుంది. అందరిలోనూ ముళ్ళ మాటలు ఆడే ఆలిస్ అంటే అందరికీ భయమే "హల్లో బ్యూటీ!" అంటే "హల్లో బీస్ట్!" అంటుంది. కాని, రామారావు అంటే ఆమెకి ఎంతో మర్యాద. అది పరస్పరం అయిన సంగతి అతనికే తెలుసును. ఆ మర్యాద నిలబెట్టుకోవడానికే అతను ఆమె దగ్గర తనకి సహజమైనదానికన్నా ఎప్పుడూ పెద్దమనిషితరహా చూపెడతాడు.

"మీ ఫ్రెండ్ మీద కోపం వచ్చిందా?" అంది ఆలిస్ లేచి నిలబడి చీర ముడతలు సరిచేసుకుంటూ.

ముఖంలోకే చిరునవ్వు తెచ్చుకుని, "వాడి మాటకేంలెండి.... నిజానికి చాలా మంచివాడు" అన్నాడు.

"మీ ముఖంలో కోపం చూసే అలా అడిగాను" అంది ఆలిస్ చిరునవ్వుతో.




ప్రసిద్ధిచెందిన అన్నిరకముల
మిల్లువస్త్రములకు
మకుటాయమానముగా
శోభించే
ఫోన్:62460.
విక్టోరియా
టెక్స్‌టైల్ ప్యారడైజ్
కాళేశ్వరరావురోడ్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ.520002
మిల్లువారు నిర్ణయించిన
ధరలకే లభించును
SAVITA.VS

"అంత మంచివాణ్ని కాను మరి!" అన్నాడు రామారావు మరి కొంచెం నవ్వుతూ.

"థేంక్స్" అని అతను వెళ్ళబోయాడు.

"మెనీ హేపీ రిటర్న్స్!" అంది ఆలిస్.

"అదేమిటి?" అన్నాడు రామారావు ఆశ్చర్యంగా.

"ఇవేళ మీ పుట్టిన రోజు" అంది ఆలిస్.

అమ్మమ్మ చెప్పలేదే! అన్న ఆలోచన అతని మనస్సులోకి వెంటనే వచ్చింది. పుట్టిన రోజుకి అభ్యంగనం, కొత్తబట్టలు. పూజ, ఆశీర్వచనం-అన్నీ ఆవిడే ఏర్పాటు చేస్తుంది.

ఓహో! ఇంగ్లీషు తేదీ ప్రకారమూనా! అనుకున్నాడు. అమ్మమ్మకి ఆశ్వయుజ శుద్ధ నవమి అనే కాని అక్టోబరు తొమ్మిది అని జ్ఞాపకం ఉండదు.

"థేంక్స్! ఆ మాటే మరిచిపోయాను" అన్నాడు. మనసు నిండా ఉన్న కృతజ్ఞత కళ్ళనిండా తొణికిసలాడుతోంది.

"ఒక స్వీట్...."

బేగ్‌లో నించి తీసి చాకొలెట్ ఇచ్చింది ఆలిస్.

"న్యాయానికి నేనివ్వాలి.. అంతా మరిచే పోయాను" అన్నాడు స్వీట్ తీసుకుంటూ.

"మీరూ ఇవ్వొచ్చు!" అంది ఆలిస్.... ఆమె కళ్ళనిండా నవ్వు-చక్కటి కళ్ళు.

"వెయిట్ చేస్తారా?.... బాయ్‌ని పంపితే తెస్తాడు" అన్నాడు రామారావు.

"వొద్దులెండి.......ఏమిటి తేడా?" అంది ఆలిస్. మరోసారి ఆమెకి థేంక్స్ చెప్పి గదికి వెళ్ళి కాగితాలన్నీ సర్ది, ఫైళ్ళు బీరువాలో ఉంచి లాక్‌చేసి మూర్తి కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు రామారావు.

అప్పుడు జ్ఞాపకం వొచ్చిందతనికి.

ఇది తన ముప్ఫైఒకటో పుట్టిన రోజు.

తన వయసు ముప్ఫైరెండు.

కిందటి పుట్టిన రోజుకే అమ్మమ్మ గోల పెట్టేసింది. "నీ ఈడుకి నలుగురేసి బిడ్డల్ని కంటున్నార్రా! నీకు పెళ్ళియోగమే ఉన్నట్టు లేదురా!" అని.

ఐదారు సంవత్సరాల కిందట రామారావుకి కొన్ని సంబంధాలు వొచ్చాయి. అందులో ఒక రిద్దరు పిల్లలు మరీ బాగున్నారు. ఒక అమ్మాయి తనకి ఎంతో నచ్చింది. ఆమెని పెళ్ళి చేసుకుంటే జీవితానికి సాఫల్యం వుంటుందని, తనకి అప్పటిదాకా బ్రతుకులో లేని ఆనందాన్ని ఆమె తనకి ఎంతో ఆప్యాయంగా ఇవ్వగలుగుతుందని అతని కనిపించింది.

"ఏమిరా. పిల్ల చాలా బాగుంది.. సంప్రదాయమైన కుటుంబం. అమ్మాయి చకచకలాడుతోంది.. నీ కెలా వుందిరా?" అంది అమ్మమ్మ.

తనకీ. అరుణకి ప్రపంచంలో ఉన్నది ఆవిడే. తల్లీ తండ్రీ పోయేసరికి తనకి పదేళ్ళు, అరుణకి అయిదేళ్ళు. కళ్ళల్లో పెట్టుకుని పెంచి పెద్ద చేసింది అమ్మమ్మ. అంతేకాదు, అటు మామయ్యలూ. ఇటు పినతండ్రులూ చెయ్యబోయిన కుట్రలన్నీ నిమిష నిమేషమూ కనిపెట్టి, ఆర్పి దీపం లాగ కాపాడుకుని వొచ్చింది. ఆవిడఅంటే ప్రాణం.

"నీ మాటే నా మాట అమ్మమ్మా.... వేరే అడగాలా?" అని నాలిక చివరిదాకా వచ్చిన మాటలని యౌవనంలో ఉండే బిడియం అడ్డింది.

"నీ మాటకి ఎదురు లేదు కాని, అమ్మమ్మా!.... అరుణకి కాకుండా నేను చేసుకోవడం...." అని నీళ్ళు నమిలేడు రామారావు. ఎదిగిన చెల్లెలుండగా తాను పెళ్ళి చేసుకోవడం అంత ఉత్తమ మార్గంగా కనిపించలేదతనికి. తాను చదివిన సాహిత్యంలోనూ, చూసిన సినిమాల్లోనూ, ఏ నాయకుడూ. అలాటి చెల్లెల్ని మరిచిపోయి స్వసుఖం చూసుకోలేదు.

ఆ ఆలోచనలు వచ్చినా. అవి రామారావుని అంతగా బాధపెట్టలేదు. అరుణ బాగానే ఉంటుంది. గ్రాడ్యుయేటు; పెళ్ళికి కావలసిన డబ్బంతా సిద్ధంగాఉంది. అంచేత కాల్పనిక సంఘటనలకీ, తన వాస్తవ పరిస్థితికీ చాలా వ్యత్యాసం ఉంది. ఆ మాట అమ్మమ్మ ఆలోచించి, దానికేం లేరా, దాని పెళ్ళి చిటికెలో చేద్దాం.... నువ్వు లక్షణంగా చేసుకో అంటే. బుద్ధిగా, బుద్ధిమంతుడిగా సరేనని తలవొంచి వొంచిన మరో అందమైన తల చూస్తూ మెడలో మాంగల్యం కట్టాలని రామారావు ఆలోచన........ ఆ అమ్మాయి మెడ ఎంతో బావుంది మరి....

రెండు నిమిషాలు మాట్లాడలేదు అమ్మమ్మ. బరువైన ఆలోచనలో, జ్ఞాపకాలో ఆమె మనస్సులో పరిగెట్టాయి ఆ నిమిషాలలో. వాటి కొనన ఆమె కళ్ళు చెమర్చాయి.

"బుద్ధిమంతుడివిరా రామూ!" అంది. మళ్ళీ ఆగి. "పేరుకి తగిన మంచి బుద్ధిరా నీది!.... చెల్లెల్ని మరిచిపోయి ఎర్రగా వున్న పిల్లని చూసి ఎగిరిగంతేసి పెళ్ళి కావాలంటావని బాధపడిపోయాన్రా!.... నా బంగారు తండ్రే!" అంది, తన తల రాస్తూ.

అక్కడితో తన పెళ్ళి సంబంధాల హడావుడి తగ్గింది. అరుణకి అన్ని విధాలా తగిన వరుణ్ణి కుదిర్చేసరికి మరో సంవత్సరం, ఆరు మాసాలు గడిచేయి.

అప్పటికే దీపంలాటి పిల్ల ఒకడికి భార్య అయి, మరో జీవికి తల్లి కూడా అయి పోయింది. తనకి సంబంధాలు రావడం మానేశాయి. అమ్మమ్మ మరీ ఆధ్యాత్మిక చింతలోపడి సంవత్సరంలో సగం పైగా తీర్థయాత్రలూ, ఇంట్లో ఉన్న కొద్దినెలలూ వ్రతాలూ, పూజల్లో మునిగిపోయి మనవడి సంగతి పట్టించుకోలేదు.

అలా అలా తనకి ముప్ఫై వచ్చాయి. దానిమీద ఒకటి, ఇవేళ రెండూను.



ఈసారి తన పుట్టిన రోజుకి ఆవిడా లేదు- శ్రీశైలం వెళ్ళింది. ఎప్పుడొస్తుందో తెలీదు. ఆవిడ లేకపోయినా, తనకి వచ్చే వయస్సు ఆగదు....

గాలివాన లాగ లోపలికి వచ్చాడు మూర్తి. వాడు తనకన్నా మూడేళ్ళు చిన్న వాడు. లక్షణంగా పెళ్ళి చేసుకుని సంవత్సరం – దాదాపు – నించి సుఖపడు తున్నాడు. అమ్మాయిల దగ్గర నోరు – అయిపోయేది.

నిట్టూర్చి, "రా, మూర్తీ కూర్చో" అన్నాడు రామారావు.

"టైమ్ లేదు." అన్నాడు నిలబడే, మూర్తి

"ఏమిటి సంగతి?" అన్నాడు రామారావు.

"పద....బయట నా స్కూటర్ ఉంది. లోపల ఆకలిగా ఉంది.......కాఫీ తాగుతూ చెప్తాను...." అన్నాడు.

హోటల్లో ఏ. సీ. రూమ్‌లో కూర్చుని, స్వీటు చెప్పి, "హేపీ బర్త్‌డే!" అని, దోసె ఆర్డరిచ్చి, కొంచెం మంచునీళ్ళు చప్పరించి, "రామూ! నాకో ఉపకారం చెయ్యాలి నువ్వు!" అన్నాడు మూర్తి.

వీడికి రామారావు చాలా ఉపకారాలు చేసేడు.... అవసరమైనప్పుడల్లా కాదనకుండా ఎన్నిసార్లో అప్పులిచ్చేడు. వాడు సంవత్సరానికోసారి, బోనస్ రాగానే అవన్నీ జాగ్రత్తగా తీర్చేసిన మాట నిజమే కాని, ప్రతిసారీ "నా పరువు రక్షించావోయ్" అంటూనే వున్నాడు.

స్కూటర్‌ని లైటు లేదనో, టేక్సు కట్టలేదనో, మరేమనో పోలీసులు పట్టుకున్నప్పుడల్లా రామారావు వాళ్ళని పట్టుకుని, తన పలుకుబడిని ఉపయోగించి మూర్తిని రక్షిస్తూనే వున్నాడు.

రెండుసార్లు అమ్మాయిల కోపాగ్నివించి తత్ఫలితంగా ప్రమాదంలో చిక్కుకున్న మూర్తిని తన పరువు తాకట్టుపెట్టి రక్షించాడు.

అలాటి మూర్తి కొత్తగా "నాకో ఉపకారం చెయ్యాలి" అంటే రామారావుకి నవ్వొచ్చింది.

"నవ్వే విషయం కాదు బ్రదర్! నా జీవిత సమస్య ఇది" అన్నాడు స్వీట్ తింటూ మూర్తి.

"స్కూటరా, అమ్మాయిలా, ఆఫీసా?" అన్నాడు మాటలు వృధా చెయ్యకుండా. స్వీట్ తింటోంటే. ఆలిస్ అకారణంగా జ్ఞాపకం వచ్చింది.

వినడం ముగించి, "నా జీవితం అని చెప్పేను కాదా?" అన్నాడు మూర్తి.

సగం సగం వాక్యాల్లో అస్పష్టంగా అదీ ఇదీ అరగంటపేపు చెప్పేడు మూర్తి.

రామారావుకి అనేక ప్రశ్నల తరవాత అసలు సంగతి బోధపడింది. మూర్తికి మాటలు రాకకాదు...తన దగ్గరకూడా సిగ్గు పడాల్సిన పరిస్థితికనక. అతను సరీగా చెప్పలేకపోయాడనీ అతనికి అర్థం అయింది.

జరిగిందేమిటంటే, మూర్తిది ప్రేమ వివాహం.

# నీలహాసం

చూస్తున్నది ఎందుకో అలా
శూన్యంలా ఆకాశం
చుక్కల గుడ్లు చితికిపోయినట్టా?
చంద్ర బింబం గుండెబాదుకు
చచ్చినట్టా?
ఉన్నకాసిన్ని మిణుగురులు
ఉరిపోసుకున్నట్టా?
ఒక్క తానే బతికి వున్నట్టు
దిక్కుల కళ్ళజోళ్ళనుంచి
ఎందుకలా చూస్తున్నది ఆకాశం.
ఆకాశానికీ చిల్లులు పడుతుంటాయి
అప్పుడప్పుడు—
మొదటి తేదీన ఎంజీవో
జేబుకు పడ్డట్టు.
సూర్యగోళాన్నీ మబ్బులు
చుట్టుముడతాయి
అడపాదడపా
ఆఫీసర్ని కింది సిబ్బంది
ఘెరావ్ చేసినట్టు.
అనిపిస్తుంది ఆకాశానికప్పుడు
చప్పున భూమ్మీదకి దూకి
చచ్చిపోవాలని.
దూకేస్తుంది పాపం తెగించి
సముద్రాల మీద సరస్సుల మీద;
నూతుల్లోనూ బురదగోతుల్లోనూ;
కాలం కలిసొస్తే అందగత్తెల
కళ్ళల్లోనూ.
ఏం ఖర్మో! ఆకాశం
ఎంతకూ చావదు.
నెత్తిమీద మెరుస్తూ వుంటుంది
నిత్య శేషంగా
నీల హాసంగా.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి

---

రామారావుకి అతని ప్రేమ కథలన్నీ తెలుసును.

ప్రతిసారీ అతని హృదయం ఎవరికో అంకితం అయిపోయేది. ఎన్నిసార్లో, ఎంత మందికో!

కంటికి కాస్త నిండుగా కనిపిస్తే. ఆమె కళ్ళలో అతనికి ప్రేమగాథలు కనిపించేవి. జన్మ జన్మల ప్రణయాల పాటలూ, విరహంలో ఆ అమ్మాయి (విమల. విజయ, కళ్యాణి, జయ, సుధ....ఇత్యాది) నిట్టూర్పులు అతనికి వినిపించేవి.

ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కనుక ఒక్కొక్క అమ్మాయితో అతను ఒకటీ రెండూ అడుగులు వేసేవాడు. ఒక్కొక్కప్పుడు మూడు నాలు గడుగులు కూడా వెయ్యగలిగేవాడు. ఏడడుగుల దాకా వెయ్యడం అతని ధ్యేయం కాదు. కాని ఎనిమిదోదీ తొమ్మిదోదీ వెయ్యడం నెరవేరని అతని ఆశయం. ఈ వేటలో కొన్నిసార్లు అతనూ ప్రమాదాలలో చిక్కుకున్నాడు. ఏ రామారావో అతన్ని రక్షించి ఉండకపోతే అతని ఆకర్షణీయమైన వ్యక్తిత్వంలో కొన్ని లోటుపాట్లు వచ్చి వుండేవి.

తండ్రుల నేరాలు పిల్లలవి కావు అనే నమ్మికతో మూర్తి లలితని ప్రేమించడం మొదలుపెట్టేడు. ఆమెతో ఒకటో అడుగు పడగానే అతను ఎనిమిదీ,తొమ్మిదీకి అంచనాలు వేసి ప్రయత్నాలు మొదలుపెట్టేడు. "ఏడు" అతనికి అన్లక్కీ.... ఏడడుగుల లాంఛనానికి అతను సిద్ధం కాకపోవడం ఆ ఒక్క కారణం వల్లనే కాదు- అతని హృదయంలో ఉన్న కమ్మటి కలలూ, రొమాన్స్‌మీద తీపీ, బాధ్యతఅంటే భయం అన్నీ కలిపి.

లలిత ఒకటి తర్వాత ఏడేసంది.

అతని ఆకర్షణా, తియ్యటి మాటలూ, ఆలోచన లేని వాగ్దానాలూ, ఆమెని కదల్చలేకపోయాయి.

ఆమె ఒక పోలీసాఫీసరుగారి అమ్మాయి తండ్రి దురలవాట్లన్నీ న్యాయానికి విరుద్ధంగానే, ఆమెకి సంక్రమించాయి.

పద్మవ్యూహంలో పడిన అభిమన్యుడి లాగ అయింది మూర్తి పని.... ఆమెలో ఉన్న పట్టుదలా, వినయం లేకపోవడం, సంపూర్ణమైన సమానత్వం, అతనికి తెలిసి వొచ్చి, భయంగా అతను తిరోగమనానికి ప్రయత్నించేసరికి అతనిదీ అభిమన్యుడి పరిస్థితే అయింది.

లలితకి మూడుముళ్ళూ వేసి ఆమెతో ఏడడుగులూ వెయ్యక తప్పలేదు మూర్తికి.

అతనికి మూడుకన్నా ఎక్కువే ముడులు వేసింది లలిత. పద్మవ్యూహ సమయంలో అతని చాంచల్యం గురించిన వివరాలు తెలుసుకుని వుండడాన ఇంక ఏ పద్మవ్యూహంలోనూ తనవాడు చిక్కుకోకుండా లలిత జాగ్రత్తలు తీసుకుంది.

పది రోజుల క్రిందట ఆమె తన వాళ్ళని

చూడడానికి పుటింటికి వెళ్ళేదాకా వారి దాంపత్యం సవ్యంగా నడిచింది.

ఆమె తాత్కాలికంగా అక్కడ లేక పోవడంతో, అతనికి సడలిన నిర్బంధాలు కొత్త ఆలోచనలని తెచ్చాయి.

ఆ ఆలోచనలన్నీ మమత మీద కేంద్రీక రించేయి.

మమత చాలా అందంగా ఉంటుంది.

"నాకే మరుద్దేశమూ లేదు రామూ!....ఆమె ఆఫీసుకే పని మీద వెళ్ళేను. ఆమెతో మాట్లాడాల్సి వచ్చింది. నా కోసం మరో అరగంట కూర్చుని మరీ పనిచేసి పెట్టింది. అందుకని. వాళ్ళింటి దగ్గర డ్రాప్‌చేస్తా నన్నాను" అన్నాడు మూర్తి.

"మరి హోటలు కెలా వెళ్ళేవు?" అన్నాడు రాము.

"దారిలో వర్షం వచ్చేసింది .... నాది స్కూటరేగాని. కారు కాదుగా! ఎదురుగా హోటలుకి వెళ్ళేం. ఇద్దరికీ ఆకలిగా ఉంది. టిఫిన్ తిన్నాం....ఆ తరవాత...."

"సినిమాకన్నావు. ఆమె సరేనంది. ఏం?" అన్నాడు రామారావు కాఫీ మరో సారి తాగుతూ.

"కాదు కాదు.... అసలు రోడ్డుకి వెళ్ళేలా ఆ పిక్చరు మాట హోటల్లోనే వచ్చింది. అదే పిక్చరు థియేటర్లో ఉండేసరికి ఇద్దరమూ ఆశ్చర్యపడ్డాం. అసలు మమతకి ఇదు ప్రదర్శన అంటే ప్రాణంట ..."

"ఆ సినిమాపేరు....నువ్వే ముందు అని ఉంటావు....ఏం?" అన్నాడు అతన్ని పరీ క్షగా చూస్తూ రామారావు.

"అయి ఉండొచ్చును ....నా సినిమా పిచ్చి నీకు తెలుసుగా! లలితకి తలనొప్పి బాధలేకపోతే వారానికో సినిమా చూసే వాళ్ళం...."

"ఇంతకీ..మమత విషయంలో ఇంకేమి జరగలేదంటావు."

"నిజం బ్రదర్! అసలామెని తాకలేదు నేను...."

"నిజంగా?"

"అంటే....అదీ.... పొరపాటున తప్పు. కూల్ డ్రింక్ ఇస్తూనూ.... బయట కొస్తూనూ...."

"................"

"అదే- పక్కపక్కల కూర్చున్నాం కదా. అంతే. నీకు తెలుసుగా.. అంతే! ఒట్టు!" అన్నాడు మూర్తి.

"నీకు పెళ్ళయినట్టు మమతకి తెలుసా?" అన్నాడు కొంచెం ఆలోచించి రామారావు.

"అదేమిటి రామూ! అంత చిన్న పరి చయంలో ఇంత చిన్న విషయం మాట ల్లోకి రావడానికి ఆస్కార మేదీ?..చూడూ ఆ పరిస్థితిలో. మమతగారూ! నాకు ఇరవై ఎనిమిది సంవత్సరాల మీద నాలుగు నెలల ఇరవై రోజుల వయసు- పెళ్ళి అయిదేడు గుల పదంగుళాలు-"

"ఎనిమిది!" అన్నాడు రామారావు.

"ఆల్ రైట్ - ఎనిమిది అంగుళాలు.... ఉద్యోగం ఫలానా, పెళ్ళయి పదకొండు మాసాల పధ్నాలుగు రోజులు—భార్య పేరు లలిత....వాళ్ళ నాన్నగారు....ఇలాగా చెప్పుకుని పోంగదా! ఛలేవాడిపోయ్!" అన్నాడు మూర్తి.

"అయితే లలితకి ఇదంతా పూర్తిగా తెలిసిందన్నమాట!" అన్నాడు సాలో చనగా రామారావు.

"ఏ! నా వెనుక సి. ఐ. డీ లు వున్నా రని నాకేం తెలుసు? నేనేం తప్పు పని చేసేనా?....కాని.... లలిత సంగతి తెలుసు గదా! వెంటనే తిరిగి వచ్చేసింది. ఇంటి కెళ్ళాలంటే భయం భయంగా వుంది. రామూ! నువ్వే ఏదో చెప్పి ఎలాగేనా ఆమెని నమ్మించకపోతే.... బ్రదర్! నువ్వే రక్షించాలి' అన్నాడు మూర్తి.

లలితకుకూడా రామారావంటే చాలా అభి మానం. అతని సరళమైన ప్రవర్తనా, పెద్ద మనిషి తరహాల మీద ఆమెకిచాలా నమ్మకం. అది గుర్తుచేశాడు మూర్తి.

"సరే ఒక గంట టైమియ్యి. ప్రయత్ని స్తాను." అన్నాడు లేస్తూ రామారావు.

"ఏం చేస్తావు?" అన్నాడు మూర్తి.

"ఏమో! చూడనీ...సుందర తిన్నగా నీ ఇంటికి వెడతాను. ఆ తరవాత దేవుడి దయా. నీ అదృష్టమూను" అన్నాడు రామారావు.

"నాకు ఆఫీసు పనిఉంది. అక్కడే ఒక గంట పడిఉంటాను నీ కోసం చూస్తూ" అన్నాడు మూర్తి.

రామారావు మూర్తి ఇంటికి ఆటోలో బయలుదేరేడు. ఈ పరిస్థితిలో చిక్కుకో వడం అతనికి ఏమీ యిష్టం లేదు. "ప్రపంచంలో పెళ్ళకూడదని అన్ని చోట్లలోనూ మొట్టమొదటిది ఆలుమగల మధ్యకి అని అతను చాలాసార్లు విన్నాడు.

అతను వెళ్ళేసరికి లలిత లోపల వుంది. తలుపు తీసి సంతోషంగా, "మీరా! రండి!" అంది.

వొద్దంటున్నా అతనికి కాఫీ, టిఫినూ ఇచ్చి ఆ మాటా ఈ మాటా చెప్పి, చివరికి లలిత మూర్తి ప్రసక్తి తెచ్చింది.

"ఆయన మరీ అన్యాయంగా ప్రవర్తిస్తే నేనేం చెయ్యను?" అంది.

"నిజానికి.... ఆ విషయమే మీతోమాట లాడదామని వొచ్చేను" అన్నాడు రామా రావు.

"ఆ అమ్మాయి.... మీకు తెలుసా?" అంది లలిత. మీకూ తెలుసా అన్న ధ్వని ఉంది ఆ ప్రశ్నలో.

సంచలన చిత్రనిర్మాత
ఎమ్మేయస్
సంచాలకుడిగా...
ప్రభవ
సుచిత్ర
మాసపత్రిక
మూడు రూపాయలే
జనవరి సంచిక
డిసెంబర్లో విడుదల!
ఆదరించి
అభిమానించి
ఆశీర్వదించండి
మేనేజింగ్ పార్ట్‌నర్:
శ్రీ రంగనాయకులు
ఎడిటర్ & పబ్లిషర్
లలితా గోపాలరావు
వివరాలకు
సుచిత్ర
ప్రభవ
అరండల్‌పేట
ఏలూరు రోడ్
విజయవాడ-2

Sumeet

A COMPLETE KITCHEN AID

AVAILABLE IN THREE MODELS

WITH

STAINLESS STEEL JAR

CONTACT :

WIRDIEN

Rukmini Buildings,

II Line, Brodipet,

GUNTUR-2.

కందా మీదా పడుతోన్న రామారావుకి ఒక ఫ్లాష్ వొచ్చింది.

"నాకు తెలియకపోవడం ఏమిటండీ?" అన్నాడు చిరునవ్వుతో.

"అంటే?...." అంది ఏమీ అర్థంకాక లలిత. "మీరు....మంచివారు. నాకు తెలుసును. ఆమె మీకెలాగ తెలుసును?" అంది లలిత.

"ఆమె పేరు.... మమత" అన్నాడు రామారావు.

"అయితే?" అంది లలిత.

"చాలా మంచి కుటుంబం వాళ్ళది.... మమత కూడా చాలా బుద్ధిమంతురాలు."

అయితే ఆయనతో హోటళ్ళకీ, సినిమాలకీ ఎందుకు తిరిగింది? మర్యాదఉన్నవాళ్ళ ఇంటి పిల్ల చేసే పనేనా ఇది?" అంది తీవ్రమైన గొంతుకతో, లలిత.

"నిజంగా?" అంది.

"వినండి" అన్నాడు. అని. కొంచెం తొందరగా, "నాకు అమ్మాయిలతో పరిచయాలూ, అలాటివి.... తెలీదు" అన్నాడు రామారావు.

"అవును-మీరు చాలా బుద్ధిమంతులు."

"అది సరే-ఆమెని గురించి కొంత తెలుసుకోవా లనిపించింది. నాకు బిడియం ఎక్కువ అవడంవల్ల మూర్తిని బ్రతిమాలేను."


లలిత మాట్లాడలేదు.

చిన్న చిన్న చక్రాలు ఆమె మెదడులో కదలడం మొదలుపెట్టాయి.

"అతను సపేమిరా కాదన్నాడు."

"అలాగా."

"ఒప్పించే టప్పటికి తాతలు దిగొచ్చారు - ఆమె సంగతి, కుటుంబం ఉద్దేశాలూ- అన్నీ నాకు తెలియాలని, అతన్ని బలవంతాన ఒప్పించాను."




"అదే చెప్దామని వొచ్చాను" అన్నాడు బాధగా రామారావు. అబద్ధం చెప్పడం అంత సుళువుగా రాదతనికి.

"చెప్పండి...."

"మమత ఉద్యోగం చేసుకొంటోంది. చెప్పేనుగా, ఆమె చాలా మర్యాదస్తురాలు"

"కాని...."

"వినండి- నాకు మమతని గురించి చూచాయగా తెలిసింది. నాకు పెద్దవాళ్ళెవరూ లేరు. మీకు తెలుసుగా!"

"అవును" అంది లలిత సానుభూతితో.

"మమతని.... పెళ్ళి చేసుకోవాలని అనిపించింది నాకు...."

లలిత ముఖంలోకి ఒక్కసారి ఆశ్చర్యం వచ్చింది.

"మరి....మీరూ ఎందుకు వెళ్ళలేదు?"

"చెప్పానుగా! ఆమెని మొహమాట పెట్టడం నాకు ఇష్టంలేదు. మూర్తికి ఎలా మాట్లాడాలో తెలుసును-"

"ఓ! ఆయనకి ఆడవాళ్ళతో వ్యవహారమంటే నల్లేరుమీద బండి నడక!"

"ఒకప్పుడు—"

"ఆ బుద్ధి అంతే!" కోపంగా అంది, లలిత.

"కాదండీ! మీరు వచ్చాక అతను అవన్నీ మానేశాడు. నా కోసం కాకపోతే, ఈ తిప్పలన్నీ పడి ఉండేవాడుకాదు."

లలిత ఆలోచనలో పడింది.

"ఆమె చాలా ఉన్నతమైన ఆశయాలు, ఆలోచనలూ ఉన్న అమ్మాయి అని మూర్తి చెప్పేడు. నిజానికి నేను దూర దూరంగా ఉండి అంతా గమనిస్తూనే ఉన్నాను."

"నిజమేనా?"

"అవునండీ!.... అతను మమతని చెల్లెల్లాగ చూసుకున్నాడు...."

లలిత చాలాసేపు మాట్లాడలేదు.

చివరికి, "అయితే నేను చాలా పొరపాటుపడ్డానన్నమాట!" అంది.

"ఆ పరిస్థితుల్లో అది సహజమే లెండి" అన్నాడు, రామారావు ఆమెని అనునయిస్తూ.

"ఇంతకీ- మీ రేం నిర్ణయించేరు?" అంది లలిత, ఎక్కడో దూరంగా వున్న అతని ఆలోచనల్ని దగ్గరగా తెస్తూ.

"దేన్నిగురించి?"అన్నాడురామారావు.

"మమతని గురించి."

"ఆదే_ఆలోచిస్తున్నాను."

"మీకు నచ్చిందా?"

"ఊ..."

"మరి? ఏమిటి అడ్డు?" లాయర్ లాగ అడిగింది లలిత. ఆమెకి అనుమానం ఇంకా పూర్తిగా పోలేదు.

"అదె మా అమ్మమ్మ వొచ్చాక...."

గట్టిగా నవ్వింది లలిత.

"భలేవారండీ! ఇంత బుద్ధిమంతులైతే ఎలాగ? ఆవిడ ఇక్కడ వుండడమే తక్కువగదా!.... మీరు అంటే, ఆమె కాదంటుందా?"

ఏమనాలో తెలీక రామారావు మాట్లాడలేదు.

"సరే_ మీరు వెళ్ళండి.... మమత మాట నేను చూసుకుంటాను" అంది లలిత లేచి నిలబడుతూ.

"అబ్బే! మీ కెందుకండీ? శ్రమ?" అన్నాడు తడబడుతూ రామారావు.

"శ్రమకేం ఉందండీ! ఆ అమ్మాయి ఇల్లు నాకు తెలుసు-. నేను వెంటనే వెళ్ళి కనుక్కుని వస్తాను...." అంది, విశ్వయంగా లలిత.

"వద్దండీ—ప్లీజ్!"

"అదేమిటండీ?"

"మా....అమ్మమ్మ...."

"కావాలంటే ఆవిణ్ణి రెండ్రోజుల్లో రప్పిస్తాను. ఇంతకీ మంగళసూత్రం కట్టేవారు మీరు....అదీ వెంటనేకాదు. మీ అమ్మమ్మ అవునన్నాకే లెండి!"

హాయిగా నవ్వుతోంది లలిత.

గాభరాపడ్డాడు రామారావు.

"వొద్దు....వద్దండీ!" అన్నాడు.

"ఎందుకండీ గాభరా? ఆ పిల్ల నిజంగానే చాలా మర్యాదగల మనిషి. ఎంతోచక్కగా వుంటుంది. లక్షణంగా ఉద్యోగం చేసుకుంటోంది.... అన్నీ నాకు తెలుసులెండి. అందుకే అంత కోపం వచ్చింది. మీరు అంతా చెప్పాక, బోధపడింది లెండి...." అంది లలిత.

"థేంక్స్" అన్నాడు రామారావు.

"మరి మీకూ ఉద్దేశం ఉంది!... ఏం కట్నం కావాలా?" అంది లలిత గంభీరంగా.

"ఛా."

"గుడ్. మీ రలాటి చవకమనిషి కాదని తెలుసులెండి....మరిఏమిటి అభ్యంతరం?"

అతను చెప్పేడు.

అమ్మమ్మ తన కెంత ప్రాణమో_ఇలాగ చేసి. ఆమె ప్రసక్తి లేకుండా నిర్ణయిస్తే ఆమెకెంత బాధో.... తన కది ఎందుకు ఇష్టంలేదో.

అతనికి కన్నీళ్లు వచ్చాయి-అమ్మమ్మని తలుచుకుని.

"సరేనండీ-అలాగే కానివ్వండి...." అంది, కదిలిపోయి లలిత.

"అప్పటిదాకా మీరీ విషయంలో ఏమీ చెయ్యనని వాగ్దానం చెయ్యాలి" అన్నాడు రామారావు.

"అలాగే" నంది లలిత.

సెలవు తీసుకుని బయటికి వచ్చాడు రామారావు.

చీకటి పడడానికి సూచనలు మాత్రం కనిపిస్తున్నాయి.

అనుకోకుండా ఆడిన అబద్ధం అతనిలో ఒకవైపు బాధనీ మరోవేపు చిత్రమైన ఆశనీ కలిగిస్తోంది.

త్వరగా మూర్తి దగ్గరకి వెళ్ళి జరిగినదంతా చెప్పేడు.

మూర్తి చాలా ఆత్రతగా ఎదురుచూస్తున్నాడేమో అంతా వినేవరికి చాలా ఆనంద పడిపోయేడు.

"ఈ రాధ జీవితాన్ని రక్షించేవోయ్!" అన్నాడు.

ముఖం చిట్లించి, "కనీసం ఆ మీసం వున్నంత వరకూనైనా నీ పూర్తి పేరు చెవకు...." అన్నాడు రామారావు.

మూర్తి బలవంతం మీద ఆ ఇద్దరూ కాఫీ తాగడానికి వెళ్ళేరు.

కాఫీ తాగి వస్తోంటే మూర్తి హఠాత్తుగా రామారావు చెయ్యి నొక్కి- "చూడు చూడు!" అన్నాడు పేవ్‌మెంటు మీద పువ్వులు కొనుక్కుంటున్న ఒక అమ్మాయిని చూపెట్టి.

చక్కటి అమ్మాయిని చూసి, "ఏం, ఇంకా బుద్ధి రాలేదా నీకు?"అన్నాడు రామారావు.

"అదికాదోయ్! ఆమె మమత"అన్నాడు

వెలువడింది!
వాహినీ వారి
సమ్మోహనాస్త్రం
విష్ణుమాయ
శ్రీమతి
జొన్నలగడ్డ లలితాదేవి రచన
(ఇరుకున బడ్డ ఇద్దరు పెళ్లాల
మొగుడు విష్ణుమూర్తి చిత్రకథ)
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో
30 వారాలపాటు ధారావాహికంగా
వెలువడి పాఠకలోకాన్ని
సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తిన
మహోజ్వల సాంఘిక నవల
వెల రు. 11-00 లే_
అన్ని పుస్తకాల షాపుల్లోనూ
దొరుకును! లేదా మాకు
వ్రాయండి!
వాహిని పబ్లిషింగ్ హౌస్
మ్యూజియం రోడ్
విజయవాడ-520002
ఫోన్: 73686



చిరునవ్వుల చల్లని కూజా — రమణి కాకరపువ్వుల రోజా

మూర్తి, ఆమెకి కనిపించకుండా నిలబడుతూ.

ఉత్సుకతతో మళ్ళీ చూశాడు రామారావు.

చాలా బాగుంది మమత.

తన కలల్లో నిలిచిపోయిన ఆ చక్కటి మెడ వున్న ఎర్రటి అమ్మాయికన్న, ఎంతో బాగుంది.

అమ్మమ్మకీ అలాఅనిపిస్తే బాగుండును.

ఆలిస్ లోకంలో పదేసరికిమమతని పరిచయం చేస్తున్నాడు మూర్తి.

యాంత్రికంగానే నమస్తే చెప్పగలిగాడు రామారావు.

"ఇతను నాకు ప్రాణస్నేహితుడు.... అయినాసరే, నా లా క్కాదు లెండి.... మర్యాదఉన్న మనిషి ......" అలా ఏదో చెప్పుకుపోతున్నాడు మూర్తి.

అతన్ని హఠాత్తుగా ఆపి, "మీరేం బాధపడకండి!మీ ఉద్దేశం నాకు తెలుసును, కాని, మనస్సులోకూడా మనమేం తప్పు చెయ్యలేదు" అంది మమత సౌమ్యంగా.

మూర్తి చిరునవ్వుతో ఊరుకున్నాడు.

"వెళ్ళివస్తానండీ!" అంది మమత.

"నేను ఇంటి కెడతాను-నీ స్కూటర్ తీసుకుని నువ్వు మమతని ఇంట్లో వొదిలి వెళ్ళు" అన్నాడు మూర్తి, స్కూటర్ తాళం రామారావుకి ఇస్తూ.

"ఎందుకండీ శ్రమ! బస్ వుందిగా!" అంది మమత.

"మరేమి శ్రమకాదులెండి! వీడికి ఇంట్లో అర్జెంటు పనులేవీ లేవు!"

"అవును.... రండి. డ్రాప్ చేస్తాను" అన్నాడు రామారావు.

మమత ఇల్లు చాలా దూరం.

మధ్యన రామారావేమి మాట్లాడలేదు. దారిలో అలా పరాయి అమ్మాయిలతో మాట్లాడ్డం అంత మంచిపని కాదు.

అందుకే, మమత ఒకటి రెండుసార్లు ప్రశ్నలడిగి, సంభాషణ చెయ్యబోయినా, అతను ప్రోత్సహించలేదు.

ఆమె ఇంటికి చేరగానే, అతన్ని లోపలికి ఆహ్వానించింది. "కొంచెం కాఫీ తాగి వెళ్ళరుగాని" అంది.

నిజానికి అంత త్వరగా ఆమెని వదిలి వెళ్ళాలని లేదు రామారావుకి.

కాని....

ఇంట్లో ఎవరూ వున్నట్టు కూడా లేదు.

"వాళ్ళందరూ సినిమాకి వెళ్ళేరు- నాకు పడక. వెళ్ళలా" అంది మమత తలుపు తాళం తీస్తూ.

అతనికి భయంగా వుంది.

ఎవరన్నా చూస్తే!

ఏమనుకుంటారు!

ఈ సంజవేళ....అంత చక్కటి అమ్మాయితో.

"థేంక్సండీ. కాని, ఇవేళ వద్దులెండి" అన్నాడు.

"ఏం!....ఇవేళ తిథి బాగా లేదా!" అంది సగం నవ్వుతో మమత.

"బాగుండకేం?....అసలు....అసలు ఈ రోజు నా పుట్టిన రోజు" అన్నాడు రామారావు.

"నిజంగా! మెనీమెనీ హేపీ రిటర్న్స్" అంది మమత.

"థాంక్స్!" అన్నాడు, అనుకోకుండా చెప్పినదానికి విచారిస్తూ.

"స్వీట్ తిని వెళ్ళాలి...."

"వద్దులెండి...."

"ప్లీజ్!"

ఆ ఇంటికి అటూ,ఇటూ ఎదురుగా, చాలా మంది గుమ్మాల్లో నిలబడ్డారు.

అందర్నీ చూసి మళ్ళీ రామారావు ఆలోచనల్లో పడ్డాడు. క్షణం ఆగితే,క్షణం ఆలోచిస్తే ఈ తియ్యటి పిలుపుని కాదనివెళ్ళడం కష్టం....

"క్షమించండి మరెప్పుడైనా వస్తాను" నిశ్చయంగా అన్నాడు రామారావు.

ఆమె జవాబుకి ఎదురు చూడకుండా స్కూటరు స్టార్టుచేసి వెళ్ళిపోయాడు. వెనక్కి తిరిగి చూస్తే అతనికి మమతలో ఆశాభంగం కనిపించి వుండేదేమో!

కాని, అతను వెనక్కి తిరిగి చూడనే లేదు.

అది పెద్దమనిషి తరహా కాదు.

అది బుద్ధిమంతుడి లక్షణంకాదు.

అందుకనే, అతను ఆ తరవాత ఎన్ని సార్లు ప్రయత్నించినా అమ్మమ్మకి మమత విషయం చెప్పలేకపోయాడు.

ఏమనుకుంటుంది, ఆవిడ? ★